# పవిత్రమైన పిల్లి

అనగనగా ఒక ముసలి పిల్లి ఉండేది.అది చాలా నెమ్మదిగా కదిలేది. ఏ ఎలుకను పట్టుకునేది కాదు. చాలా స్థబ్ధతగా ఉండేది.

ఎలుక రాజు ఆ పిల్లిని చూసింది. ఎలుక రాజు, పిల్లితో- "నీవు ఎందుకు ఇంతలా స్థబ్ధతగా ఉంటావు?" అని అడిగింది. అందుకు ఆ పిల్లి -"నేను చాలా పవిత్రమైనదానిని, మాంసాన్ని అసలే ముట్టను, కావున ప్రతీ రోజు ఎలుకలను అన్నింటిని నా ఆశీస్సులు తీసుకోవడానికి రమ్మను." అని అన్నది.

ఎలుక రాజు, ఆ పిల్లి మాటలను నమ్మింది. ఆ విషయాన్ని అన్ని ఎలుకలకు చెప్పింది. అవి ఒక వరుసలో పిల్లి దగ్గరికి వెళ్ళాయి.

ఆ పిల్లి వరుసలో ఉన్న ఎలుకలకు ఆశీర్వాదం ఇస్తున్నట్లు నటించసాగింది. తన పంజాతో ప్రతీ ఎలుకను తాకేది. కానీ వరుసలో ఉన్న  చివరి ఎలుకను పట్టుకొని తినేది.

ఇలా కొన్ని వారాలు గడిచాయి. ఎలుక రాజు, ఆ పిల్లి ప్రతీ రోజు చివర్లో ఉన్న ఎలుకను చంపి వేస్తున్నదని గ్రహించింది.

మరుసటిరోజు ఎలుక రాజు ఆ వరుసలో చివరగా నిలబడింది. ప్రతీ రోజులాగే ఆ పిల్లి అన్ని ఎలుకలను ఆశీర్వాదిస్తూ, చివరగా ఉన్న ఎలుక రాజును పట్టుకోసాగింది.కానీ ఆ ఎలుక రాజు వెంటనే కత్తిని తీసి, దానితో ఆ పిల్లి గొంతులో పొడిచింది. ఆ పిల్లి చనిపోయింది.

ms badi.com

LIVEWORKSHEETS